www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 18, ఏప్రిల్ 2025 పేజీలు: 04




# భూభారతి చట్టంతోనే వివాదాలకు పరిష్కారం..

• ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

భూభారతి చట్టంతోనే పలు వివాదాలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం ఖిల్లా గణపురం, పెద్దమందడి మండల కేంద్రాల్లో రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు - 2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి మిగతా 2లో..



# కుల వివక్ష విడనాడాలి

• దళిత మహిళ ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి

➤ వివరాలు 02లో..



# భూభారతితోనే భూ సమస్యలకు పరిష్కారం

• ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

• జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



డోర్నకల్, (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 17:

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం కానున్నట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతిచట్టం 2025, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు కృష్ణవేణి,గణేష్ సంబంధిత అధికారులతో కలిసి మరిపెడ, కురవి మండలాల రైతు వేదికలలో సదస్సులను రాష్ట్ర గీతం పాడి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం-2025)పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని, చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రామాల్లో

# ‘భూభారతి’తోనే వివాదాలకు పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి..)



భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం-2025ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. చట్టంలో ఉన్న నియమాలను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్ర అని, చట్టాన్ని అమలు చేయడంలో వారికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా ఉంటుందో, అదేవిధంగా ఈ భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్క భూమికి భుదార్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆ తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నూతన చట్టం ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించనుందని తెలిపారు. చట్టంతో పాటు, రూల్స్ కూడా ఒకేసారి అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా తహసిల్దారు చేసిన మ్యూటేషన్లు, జారీ చేసిన పాస్ పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డిఓకు లేదా కలెక్టర్ కు అప్పిలు చేసుకునేలా వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. భూముల సక్సేషన్ విషయంలో 30 రోజుల గడువు పెట్టి వేగంగా పరిష్కారం అయ్యే విధంగా వెసులుబాటు కలగనుందన్నారు. భూ భారతి చట్టం- 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఒక్క భూకమతానికి యూనిక్ ఐడి భూదార్ ఇవ్వడం గురించి కూడా తెలియజేశారు. సమావేశంలో పెద్దమందడి తహసీల్దార్ సరస్వతి, వ్యవసాయ అధికారి సైదులు యాదవ్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.







# ‘భూభారతి’ చట్టంతోనే భూ సమస్యలకు పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి..)

రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. గతంలో ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ధరణి ద్వారా తప్పుడు ఏ.జి..పి.లతో దొంగ రిజిస్ట్రేషన్‌లు జరిగిన ఉదంతాలు తెలిపారు..ధరణి లో ఉన్న లోపాలు సవరించి భూ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం భూభారతి అర్.ఓ.అర్ చట్టం తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి రోజూ గ్రామాల్లో ప్రజల నుండి వచ్చే సమస్యల్లో 90శాతం భూ సమస్యలు అని తెలిపారు. పేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. భూభారతి చట్టంను ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారు. భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు. అందరి అభిప్రాయాలు సేకరించి, చర్చించిన పిదప ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులలో ఎక్కువగా భూ సమస్యలతో వస్తున్నట్లు తెలిపారు. ధరణిలో తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని,సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించవలసి వచ్చేదన్నారు. సర్వే నెంబర్‌లు మిస్ అవడం, తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని,ఇనాం భూములకు ఓ.అర్.సి.,38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన ప్పుడు ధరణి లో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు లాగానే ప్రతి భూమికి భూదార్ కార్డ్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.తహశీల్దార్ దగ్గర పరిష్కారం కాకుంటే అర్.డి.ఓ కు,అర్.డి. ఓ దగ్గర కాకుంటే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు రెండవ అప్పీల్ వెళ్ళ వచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యూటేశన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారానికి చాలా మంచి వేదిక భూభారతి అని,భూ భారతి చట్టం లో భూమి రికార్డ్ లో లేకున్నా ,తప్పులు ఉన్నా,

సెక్షన్ 4,సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు. గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు. 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్ లను నియమించి మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి రాబోవు రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ పొందుపరచడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ చట్టంలో లేని విధంగా భూ భారతి చట్టంలో నియమాలు ఉన్నవని ఆయన తెలిపారు. రైతులకు ఈ చట్టం ద్వారా మేలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా భూ భారతి చట్టం ను ప్రదర్శించి అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మాచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఏడి ఎస్ఎల్ఆర్ఏ .నరసింహమూర్తి, తహసిల్దార్లు సైదులు, సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

# కుల వివక్ష విడనాడాలి

పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 17:

కుల వివక్షను విడనాడి ప్రతి ఒక్కరిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం భూభారతి 2025 చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ ఆదర్శ సురభి, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ లు హాజరయ్యారు. అనంతరం స్వప్న అనే దళిత కుటుంబానికి చెందిన సన్న బియ్యం లబ్ధిదారురాలి ఇంటిని సందర్శించి వారి ఇంట్లోనే ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నాణ్యమైన సన్నబియ్యాన్ని రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలు కూడా నాణ్యమైన ఆహారం తినాలనే ఆలోచనతోనే ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.





## ఎమ్మెల్యేలలకు కేటాయించిన భూములు స్వాధీనం

- పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్ నిర్మిస్తాం
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 17:

హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమమెల్యేలే, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటు పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు- చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ- హబ్‌ను ఏర్పాటు- చేస్తామన్నారు. వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ-జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## జీడిమెట్లలో విషాద ఘటన

- పిల్లను నరికి ఆత్మహత్యచేసుకున్న తల్లి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 17:

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజుల రామారం ప్రాంతంలో ఓ హృదయ విదారక ఘటన చోటు-చేసుకుంది. కుటుంబ కలహాలతో మానసికంగా చితికిపోయిన ఓ తల్లి, తన ఇద్దరు చిన్నారులను వేట కొడవలితో నరికి, అనంతరం బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దారుణ ఘటన మృతిచెందిన తల్లి తేజస్విని రెడ్డిగా, ఆమె కుమారులు హర్షిత్ రెడ్డి (7), ఆశిష్ రెడ్డి (5) గా పోలీసులు వెల్లడించారు. తేజస్విని తన చిన్న కొడుకు ఆశిష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, పోలీసులు రామ్రాజ్ అసుపత్రికి తరలించారు. అయితే మార్గ మధ్యలోనే ఆశిష్ మృతి చెందాడు. అయితే.. హర్షిత్ రెడ్డి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తేజస్విని రెడ్డి, ఈ ఘటనకు ముందు ఆరుపేజీల సూసైడ్ నోట్ రాసి ఉంచింది. సూసైడ్ నోట్ లో ఆమె తన మనోవేదనను, కుటుంబపరమైన ఒత్తిడులను వివరించినట్టు- సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలానికి బాలనగర్ డీసీపీ, జీడిమెట్ల సీఐలు చేరుకుని క్లూస్ టీమ్‌తో పరిశీలనలు చేపట్టారు. ఈ సంఘటన గాజులరామారంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది.

# పాత బకాయిలు క్లియర్ చేస్తే డిఫాల్ట్ మిల్లర్లకు ధాన్యం కేటాయించండి

## -రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

డిఫాల్ట్ మిల్లర్లకు సైతం ఎఫ్ సి ఐ కి ఇవ్వాల్సిన పాత బకాయిలు క్లియర్ చేసి బ్యాంకు గ్యారంటీ ఇస్తే ధాన్యం కేటాయించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్ స్పష్టం చేశారు. యాసంగి వరి ధాన్యం కొనుగోలు, సియంఆర్ అప్పగింతపై గురువారం అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సివిల్ సప్లై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. మిల్లర్లు ఎఫ్ సిఐకి ఇవ్వాల్సిన సియంఆర్ ధాన్యం అప్పగింతపై ప్రత్యేక దృష్టి సారించాలని త్వరితగతిన అప్పగింత పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలలో నిర్దేశించుకున్న మేరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిఫాల్ట్ మిల్లర్లు, బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించేది లేదని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 481 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఇందులో 379 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 95 కొనుగోలు కేంద్రాల ద్వారా 2500 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 800 మెట్రిక్ టన్నుల ధాన్యం గోదాముల్లో నిల్వ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 178 మిల్లులు ఉండగా చాలా వరకు డిఫాల్ట్ అయి కేసులు నమోదు చేసి ఉన్నాయని తెలిపారు. యాసంగి ధాన్యం కేటాయించేందుకు ప్రస్తుతం 11 మిల్లులతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఇంకా బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వలేదని తెలిపారు. డిఫాల్ట్ మిల్లర్లకు సైతం ఎఫ్ సిఐకి ఇవ్వాల్సిన పాత బకాయిలు క్లియర్ చేసి బ్యాంక్ గ్యారంటీ ఇస్తే ధాన్యం కేటాయిస్తామని మిల్లర్లకు మరో అవకాశం కల్పించినట్లు తెలియజేశారు. ఏప్రిల్ నెల చివరి నుంచి జిల్లాలో వరి కోతలు అధికమవుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డీఆర్డిఒ ఉమాదేవి, జిల్లా కోఆపరేటివ్ అధికారి బి.రాణి, సివిల్ సప్లై డి.యం. జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వానివి కక్ష సాధింపు చర్యలు

## -కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే సోనియా, రాహుల్ పై కేసులు

## ఖిల్లా గణపురం మండల కేంద్రంలో ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కేంద్ర ప్రభుత్వం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఎమ్మెల్యే మేఘారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ఖిల్లా గణపురం మండల కేంద్రంలో నిర్వహించిన మహా ధర్నాలో ఆయన పాల్గొని ప్రధాని మోడీ విధానాలను ప్రశ్నించారు. ప్రతిపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని కూడగట్టుకొని వెంటిలేటర్ పై సర్కారును కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలి

## -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

విద్యార్థులు చిన్నతనం నుంచే వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొని పోటీతత్వం అలవర్చుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ పోటీ పరీక్షల్లో బహుమతులు సాధించిన శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నాసా కాంటెస్ట్ పోటీల్లో ( అడ్వాన్స్ డ్ ఫార్మింగ్ బియాండ్ ఎర్త్ ) ప్రాజెక్ట్ ద్వారా వనపర్తి శ్రీ చైతన్య హైస్కూల్ లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థులు ( లూనా టీం) ద్వారా రాష్ట్ర స్థాయిలో మూడో బహుమతిని సాధించారు. దీంతో నాసా ప్రాజెక్ట్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు ఆడెం మనస్వీ యాదవ్, వర్షిణి, వినూత్న, శ్రావ్య, అద్వీత లకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ ను అందించి అభినందించారు. అలాగే ఐఎన్ టీఎస్ వో పరీక్షల్లో గ్రాండ్ ప్రైజ్ సాధించిన విద్యార్థి సూర్య వర్షిత్ కృష్ణకు ల్యాప్ టాప్ ను బహుమతిగా అందించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో పోటీ పరీక్షలు రాసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర స్థాయి లో బహుమతులు సాధించిన స్టూడెంట్లను ఏజీఎం భాస్కర్ రెడ్డి, కోఆర్డీనేటర్ గోపి, డీన్ అచ్యుత్, ప్రిన్సిపాల్ జవహార్ బాబు, గైడ్ టీచర్ రమాదేవీ లు ప్రత్యేకంగా అభినందించారు.

# డీజేల సాంప్రదాయానికి స్వస్తి పలకాలి



## -సంస్కృతి, సాంప్రదాయాలతో శుభకార్యాలు జరపండి

## -డీజే నిర్వాహకులతో ఎస్పి రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

శుభకార్యాల్లో డీజేలకు స్వస్తి పలికి సంస్కృతి సాంప్రదాయాలతో శుభకార్యాలు జరపాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో డీజే యజమానులు, నిర్వాహకులకు అవగాహన కల్పించారు. పెళ్లిళ్లు, శుభకార్యాల్లో డీజేల వాడకం ఫ్యాషన్ గా మారిందని వాటి వల్ల అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు రావడంతో పాటు చిన్న పిల్లలకు శాశ్వత వినికిడి సమస్యలు వస్తున్నట్లు పరిశోధనలు తెలియజేస్తున్నాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం డిజేల వాడకాన్ని పూర్తిగా నిషేధించిందని ఎవరైనా శుభకార్యాల నిర్వాహకులు డీజేలు కావాలని కోరిన డీజే నిర్వాహకులు డీజే ను అద్దెకు ఇవ్వరాదని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉమామహేశ్వర రావు, డిఎస్పి వెంకటేశ్వరరావు, సిఐలు కృష్ణ, రాంబాబు, శివకుమార్ స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు తడి పొడి చెత్తపై అవగాహన

## -శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో మహిళలకు తడి పొడి చెత్తపై అవగాహన కల్పించినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర రెడ్డి తెలిపారు. కమిషనర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మునిసిపల్ సిబ్బందితోపాటు మెప్మా సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధు పాల్గొని మహిళలకు ప్లాస్టిక్ బుట్టలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ ఇండ్లలో తడి చెత్తకు ఒక బుట్ట పొడి చెత్తకు మరో బుట్ట ఏర్పాటు చేసుకొని మునిసిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటువ్యాధి నివారణకు చర్యలు : పశువైద్య అధికారి రాజశేఖర్

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 17**

పాడి రైతులు పశువులకు అందించే గాలికుంటు వ్యాధి నివారణ చర్యలలో భాగంగా టీకాలు వేయించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్య అధికారి రాజశేఖర్ అన్నారు. పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపెల్లి గ్రామంలో గురువారం పశుసంవర్ధశాఖ పశు వైద్యాధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈ వ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చున్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాము, సంధ్య, పాషా,ఉప్పలయ్య పాల్గొన్నారు..

# శిథిల ఆలయాల పునరుద్ధరణ పూర్వజన్మ సుకృతం

### -వనపర్తి పాత బజార్ కాళీమాతను దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

శిథిలమైన పురాణ ప్రశస్త దేవాలయాలు పునరుద్ధరించడం పూర్వజన్మ సుకృతం అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత బజార్ లో వీరాంజనేయ స్వామి, కాళీమాత గుడి అత్యంత ప్రశస్తమైన దేవాలయాలని వాటిని పునరుద్ధరించడం చాలా సంతోషం అన్నారు. రోడ్ల వెడల్పులో భాగంగా పైన పేర్కొన్న ఆలయాలతో పాటు దర్గాను మరోచోట పునరుద్ధరించడంతో ఆయన ప్రజలకు అభినందనలు తెలిపారు. కాళీమాత ఆలయాన్ని స్థానిక నాయకులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. గత మూడు రోజులుగా శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవస్థానం నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల అనంతరం ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆయన కాళీమాతను దర్శించుకుని పునీతులయ్యారు. ఆలయ నిర్మాణానికి గతంలోనే తాను ఐదు లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నీల స్వామి, వసంత, ఎర్ర శ్రీను, సూర్యవంశం గిరి, సునీల్ వాల్మీకి, మాధవరావు పల్లె బాలరాజు, సూగూరు నరేందర్, శివకుమార్, రామస్వామి, పోతులపల్లి వెంకటేష్, ముని కుమార్, ఇమ్రాన్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, జోహేబ్, చిట్యాల రాము, మంద రాము, నందిమల్ల సుబ్బు, శివ, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 17:**

గుడుంబా తయారుచేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఏఈఎస్,తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి రాజేశుని ప్రవీణ్ అన్నారు. ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు గురువారం తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 5 కేసులు నమోదు చేసి 5 మందిని అరెస్టు చేశారు. 31 లీటర్ల నాటు సారా, 700 లీటర్ల బెల్లం ధ్వంసం చేశారు. స్విఫ్ట్ డిజైర్ కార్ లో 400 కిలోల నల్ల బెల్లం రవాణా చేస్తున్న రాయపర్తి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెంగాల రాజేష్ ను అరెస్ట్ చేసి మహబూబాబాద్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఏఈఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ....సారా తయారీకి వినియోగించే బెల్లం, ఇతర ముడి పదార్థాల క్రయవిక్రయాలు, రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుడుంబా కేసుల్లో పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని, సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని,జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని,గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి, శంకర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### బీసీ సంఘం జేఏసీ కన్వీనర్ తిప్పిరి రాజబాబును సన్మానించిన... సాయి జన్ శేఖర్

**నేటి ఫోకస్ న్యూస్,నాచారం:**

బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో జరిగిన బీసీ సంఘాల జేఏసీ సమావేశానికి ముఖ్యఅతిథిగా.. నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ హాజరై నూతనంగా బీసీ సంఘం జేఏసీ కన్వీనర్ గా ఎన్నికైన తిప్పిరి రాజబాబును శాలువతో ఘనంగా సన్మానించారు. బిసి జేఏసీ సభ్యులు విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి గౌరవ అతిథిగా.. నల్ల రాధాకృష్ణ హాజరై మాట్లాడుతూ ..నాచారంలో బీసీ కుల సంఘాలను కలిపి జేఏసీగా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం రాజబాబు అనసూర్య దంపతుల పెళ్లిరోజు సందర్భ ంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో రామ్ కోటేశ్వరరావు, ప్రేమ్ కుమార్, సాయిబాబా, గంధం నాగేశ్వరరావు,బొల్లం చంద్ర మౌళి, కనుక మేడల రాజ బాబు, బండారం శ్రీకాంత్ గౌడ్, సింగం అమరేందర్ రావు, శ్రీనివాస్, మహేష్ యాదవ్, పాల్గొన్నారు.

### తేమ నిర్ధారణ పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు : ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన ధాన్యాన్ని తేమ నిర్ధారణ పేరిట ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మేఘారెడ్డి హెచ్చరించారు. గురువారం గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం చేసి నిర్దేశిత మిల్లులు, గోదాములకు తరలించి రైతుల ఖాతాలో వెంటనే డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో నీడను ఇచ్చేందుకు టెంట్లు వేసి తాగునీటి వసతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సత్యశీల రెడ్డి, శివన్న, చంద్రయ్య, కొంకి వెంకటేష్, ధీర మల్లు, వాడల పర్వతాలు, సురేందర్, సురేష్ గౌడ్, వెంకటయ్య, నారాయణరెడ్డి, కరుణాకర్ రెడ్డి, సుకేందర్ రెడ్డి, జానకి రాములు, రమేష్, యాదగిరి, గోపాల్, మల్లేష్ పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి



### -రైతులను నట్టేట ముంచిన నూజివీడు సీడ్స్
### -నూజివీడు సీడ్స్ యాజమాన్యంపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి
### -బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మదనాపూర్ మండలం గోపన్ పేట గ్రామంలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడి, ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ యాజమాన్యం ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా రైతులను నమ్మించి నకిలీ సీడ్స్ వ్యాపారం చేస్తుందన్నారు.

అలంపూర్ నియోజకవర్గం, మార మునగాల గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డి అనే ఏజెంట్ ఎకరానికి 40 బస్తాల దిగుబడి వస్తుందని నమ్మబలికి రైతులకు నకిలీ సీడ్స్ ఇచ్చారని, తీరా పంట చూస్తే ఎకరానికి 10 నుంచి 20 బస్తాలకు మించడం లేదన్నారు..

ఆరుగాలం కష్టపడి తిండితినక, నిద్రలేక వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు పంపిణీ చేసి రైతులను తీవ్ర అప్పులపాలు చేసిన నూజివీడు కంపెనీపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు,ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

మాకు విత్తనాలు విక్రయించిన ఏజెంట్ ఫోన్ ఎత్తడం లేదని, ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, తమకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని స్థానిక రైతులు రాచాలతో మొరపెట్టుకున్నారు.

వెంటనే ఏజెంటుకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో హెడ్ ఆఫీస్ కు ఫోన్ చేయగా అతడు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో అతడిపై రాచాల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సరిపడా విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, రైతులు కొండన్న, ఆంజనేయులు, వెంకటేష్, విష్ణు గౌడ్, మహమూద, వెంకటన్న, దాసరి కొండన్న పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తాం

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 17**



తొర్రూరు ప్రజా సమస్యలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పరిష్కారం చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్ అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పలు సమస్యల పరిష్కారం కోసం తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదిక ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలను వీరమింప చేయడానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ కమిటీ నాయకులు నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తో కలిసి హమ్యా నాయక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ తొర్రూరును అభివృద్ధి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసిన మాజీ మంత్రి దయాకర్ రావు తొర్రూరు సమస్యలను విస్మరించారని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తొర్రూరులో ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం రూ. 5 కోట్లు మంజూరు చేయించిందని, పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మాణం చేస్తుందని, ఏటీవో కార్యాలయాన్ని తొర్రూరులో ఏర్పాటు చేస్తుందని, జిల్లాకు మంజూరైన సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సీఎం సహకారంతో తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తుందని, ప్రధాన రహదారి ఇరువైపులా కొత్తగా నిర్మించిన డ్రైనేజీ వరకు సిసి రోడ్లు ఏర్పాటు చేసి వర్షపు నీరు పోయే విధంగా కృషి చేస్తుందని,భవిష్యత్తులో ఫైర్ స్టేషన్, ప్రత్యేక బాలికల పాఠశాల ఏర్పాటుతోపాటు ఇతర పనులను పూర్తి చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వామపక్ష నాయకులు మాట్లాడుతూ తొర్రూరు ప్రాంత సమస్యలను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంజి ప్రసాద్ రెడ్డి, చెవిటి సధాకర్,వెంకన్న యాదవ్, బొలగాని శ్రీనివాస్,చిదిరాల రవి, బసనబోయిన మహేష్ యాదవ్,గిరిధర్,పరుశు రాములు, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.